# యువత సంక్షేమానికి కేంద్రప్రభుత్వ పథకాలు

**భారతీయ జనతా యువమోర్చ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**

**ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:** కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం యువత సంక్షేమానికి పలు పథకాలను అమలు చేస్తుందని భారతీయ జనతా యువమోర్చ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీచైతన్య కళాశాలలో శనివారం యువ చౌపల్ అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు హజరు కాగా వారికి నరేందర్‌రెడ్డి యువత కోసం అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యువతను ఆయా రంగాల్లో ప్రోత్సాహించేందుకు శిక్షణ, ఉపాధి కార్యక్రమాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రెండు సార్లు ప్రధానిగా దేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని మరోసారి అవకాశం ఇవ్వాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెవైఎం ప్రధానకార్యదరి ్శ సురేంద్ర, భరత్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, నిఖిల్, మణీ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శంకర్‌పల్లి నూతన సిఐని కలిసిన పలువురు నేతలు



నూతన సిఐని కలిసిన సిఏసిఎస్ డైరక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ ప్రశాంత్‌రెడ్డి

**శంకర్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కి నూతన సిఐగా విచ్చేసిన మహమ్మద్ అబీబుల్లాఖాన్‌ను పలువురు నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు. సిఐని కలిసిన వారిలో సిఏసిఎస్ డైరక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్ ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు.

# బిఆర్‌ఎస్‌కు బిగ్ షాక్..

**పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన మండల నాయకులు**

**ఎంఎల్‌సి, జడ్‌పి చైర్‌పర్సన్ అడుగు జాడలలో నడిచేందుకు తాము సిద్ధం**

**జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి**



మాట్లాడుతున్న డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, మార్చి 9, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలో బిఆర్‌ఎస్ పార్టీకి కోలుకులేని దెబ్బ తగిలింది. మండలంకు చెందిన పలువురు నాయకులు యంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ యంపిటిసిలు, బిఆర్‌ఎస్‌కు,పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేశారు. ఈ మేరకు శనివారం పెద్దేముల్ మండలంలోని గాజీపూర్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సిములు, మాజీ సర్పంచ్‌లు ఇందూరు ప్రకాష్, గేమ్యానాయక్ మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు తాము బిఆర్‌ఎస్‌లో కొనసాగిన మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తమకు గుర్తించకపోవడం బాధకరమని అన్నారు. ఆయన గెలుపుకు తాము కృషిచేసిన తమను నమ్మె స్థితిలోలేరని, అందుకు కొందరు కాంగ్రెస్‌కు సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. గత మూడు రోజుల క్రితం తాండూరులో నిర్వహించిన ధర్నాలో తమకు ఆహ్వానించలేదని, కార్యాకర్తలనుబదలాం చేయడం సరికాదని,అందుకు పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని నాయకులు, కార్యాకర్తలు బిఆర్‌ఎస్‌కు ఇంతకాలం సహకారం అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. జడ్‌పి చైర్‌పర్సన్‌పై వికారాబాద్‌లో దాడిచేసిన, పెద్దేములో శిలాఫలకంపగులకొట్టిన వారిపై బిఆర్‌ఎస్ పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధకరమని అన్నారు. బిఆర్‌ఎస్‌లో సిఎం కేసిఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలుతమకు న్యాయం చేసారని, ఆ పార్టీలో పదవులు అనుభవించామని గుర్తుచేశారు. గత 25 సంవత్సరాలుగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌సి పట్నంమహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునితామహేందర్‌రెడ్డి వెంబడే ఉన్నామని, వారు కూడా తమకు ఎల్లప్పుడు అండగా ఉన్నా రని, ఇక ముందుకూడా వారి అడుగు జాడలలో నడిచేందుకు తాము సిద్దంగా ఉన్నామని అన్నారు. మునుముందు ఏ పార్టీలో చేరేది తాము నిర్ణయించుకున్న తరువాతే వెల్లడిస్తామని అన్నారు. బిఆర్‌ఎస్‌కు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన వారిలో మంబాపూర్ యంపిటిసి యాలటి శ్రీనివాస్, కందనెల్లి మాజీసర్పంచ్ టి,మోహన్‌రెడ్డి, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, సీనియర్ నాయకులు రుద్రారం అంజిల్‌రెడ్డి, తట్టెపల్లి నారాయన్‌గౌడ్, రాంచంద్రయ్య, మాన్‌సింగ్, ఆజంఖాన్, ఎర్ర రవి, కుమ్మరి విఠల్,వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ మేరకు బిఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు తమ రాజీనామా పత్రాలను పంపనున్నట్లు వారు తెలిపారు.



మతిస్థిమితం లేని వ్యక్తితో పోలీసు బృందం

## మానవత్వం చాటిన నేతలు

**మతిస్థిమితం లేని యువకుడికి సపర్యలు**

**పోలీసుల ద్వారా పునరావాస కేంద్రానికి తరలింపు**

**కద్లాల్,మార్చి 09 ప్రభాతవార్త :** ఎక్కడి నుండి వచ్చాడో ఏమో తెలి యదు ఆ యువకుడు. మతి స్థిమితం సరిగ్గా లేదు. మాసిన బట్టలు, పెరిగిన గడ్డం చూస్తే జాల కలగక మానదు. గత రెండు నెలలుగా కడ్తాల్ మండల కేంద్రంలోని శ్రీశైలం హైద్రాబాద్ జాతీయ రహదారిపై అటు ఇటు తిరుగుతూ, రోడ్డుపక్కన నివాస గృహాల వారు పెట్టే కాసింత భోజనాన్ని తింటూ కాలం వెల్లదీస్తున్నాడు. దాన గుణం కలవారు ఎవరైనా భోజనం కావాలా అని అడిగితే మాత్రమే తల ఊపే ఆ యువకుడు, వారు పెట్టే మెతుకులు తింటూ రోడ్డు పక్కనే రోజుకో చోట తల దాచుంటూ కాలం గడుపుతున్నాడు. ఎవరైనా పలకరిస్తే ఒకటి రెండు మాటలు హిందీ భాషలతో మాట్లాడుతాడు. ఎక్కడి నుండి వచ్చావు, నీ పేరేంటి, మీ తల్లిదండ్రులు ఎవరంటే మోహిత్, కల్యాన్పూర్ అంటూ అమాయకంగా చూస్తుండిపోతున్నాడు. యువకుడి దీనస్థితిని చూసి చలించిపోయిన కడ్తాల్ చెన్నకేశవస్వామి ఆలయ కమిటి చైర్మన్ ఆంజనేయులు, జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్‌లు శనివారం ఉదయం మతిస్థిమితం లేని యువకుడిని ఎలాగైనా అతని అనాథ ఆశ్రమానికి గాని, తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని సంకల్పించారు. ఈ మేరకు ఆ యువకుడికి క్షవరం చేయించి, వేడి నీటితో స్నానం చేయించి, నూతన దుస్తులు తెప్పించి, కడుపుండా భోజనం పెట్టించారు. స్థానిక ఎస్సై వరప్రసాద్‌ను కలిసి మతిస్థిమితం లేని యువకుడి పరిస్థితిని వివరించారు. యువకుడిని అనాథ ఆశ్రమా నికి తరలించాలని వారు కోరారు. ఈ మేరకు ఎస్సై వరప్రసాద్ మతి స్థిమితం లేని యువకుడితో మాట్లాడగా, తనపేరు మోహిత్, కళ్యాణ్ పూర్ అనగా, వెంటనే ఎస్సై వరప్రసాద్ బీహార్‌లోని కళ్యాణ్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి యువకుడికి సంబంధించి సమాచారం అందించాడు. యువకుడికి సంబంధించిన ఫోటోలు వాట్సాప్ ద్వారా అక్కడి పోలీసులకు పంపించాడు. ఏదైనా సమాచారం తెలిస్తే తనకు సమాచారం ఇవ్వాలని కళ్యాణ్‌పూర్ పోలీసులకు సూచించారు. అనం తరం సిఐ శివప్రసాద్ ఆదేశాల మేరకు మతిస్థిమితం లేని యువకుడిని పోలీస్ సిబ్బంది ద్వారా హైదరాబాద్‌లోని నాదర్‌గుల్ అనాథాశ్రమానికి యువకుడిని తరలించారు. ఇది చూసిన స్థానికులు మానవత చాటిన స్థానిక నాయకులతో పాటు, స్థానిక పోలీసులకు శభాష్ అంటూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా రామలింగేశ్వరస్వామి ఊరేగింపు



ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

**ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శ్రీరామలింగేశ్వరస్వామి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. వంజరిబస్తీలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రామలింగేశ్వరస్వామికి భక్తి, శ్రద్దలతో అభిషేకం, అర్చన పూజలు చేశారు. సాయంత్రం భ్రమరాంబ రామలింగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను గ్రామంలో భక్తుల శివపంచాక్షరీ మంత్రంతో ఊరేగింపు జరిపారు. ఈసందర్భంగా గ్రామస్తులు శావా కార్యక్రమంలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో సాల్వేరు రఘు, బట్టె లక్ష్మణ్‌రావు, సామల అమరేందర్, సామల నవీన్, పొత్కని మల్లికార్జున్‌రాజు, ఎముకె పెంటాజీ, బాల్‌రాజ్, వెంకటేశ్, నాగేశ్, రాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

**విచారణ చేపట్టిన సిఐ రామకృష్ణ**



**ధారూర్, మార్చి 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హరిదాస్‌పల్లి గ్రామానికి చెందిన రాజేందర్‌రెడ్డి అదే గ్రామానికి చెందిన అమృతమ్మను ఈ నెల 5న బూతులు తిడుతూ కలం పేరుతో దూషించడం కొట్టడం జరిగిందని ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు శనివారం సిఐ రామకృష్ణ ఎస్సై వేణుగోపాల్‌గౌడ్‌తో కలిసి గ్రామానికి వెళ్లి క్షేత్రస్థాయిలో బహిరంగ విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా గొడవ జరిగే సమయంలో ఉన్న దబ్బ బాలప్ప (కురువ) కిష్టప్ప అనంతమ్మ (ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన) సాక్షులను విచారించగా రాజేందర్‌రెడ్డి ఎలాంటి భూతులు కులంపేరుతో దూషించడం కొట్టడం గాని జరగలేదన్నారు. ఈ సందర్భంగా విచారణలో సిఐ మాట్లాడుతూ రాజేందర్‌రెడ్డి ఎలాంటి భూతులు కులంపేరుతో దూషించడం జరగలేదని నిర్ధారించారు.

## భక్తి శ్రద్ధలతో శివ పార్వతుల కళ్యాణం

**శంకర్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలో సోమేశ్వర దేవాలయంలోని శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్ చార్జి పామెన భీమ్ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టిపిసిసి సెక్రటరీ ఎర్రవెల్లి సురేందర్‌రెడ్డి, శ్రీను, రఘుపతిరెడ్డి, బోడ శంకర్ పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గాన్ని సమూలంగా అభివృద్ధి పరుస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుండ్లపోచంపల్లిలో ప్రజా దీవెన సభ

**మేడ్చల్, మార్చి 9, ప్రభాతవార్త :** మేడ్చల్ నియోజకవర్గ రూపు రేఖలు సమూలంగా మార్చి కోకాపేట్ తరహాలో భారీగా భూముల ధరలు పెంచే ప్రణాళికను కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లాలోని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు ఉత్తర భాగమైన మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న ముఖ్య రహదారుల్లో ప్రతిరోజు కిక్కిరిసిన ట్రాఫిక్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా సికింద్రాబాద్ నుండి రాజీవ్ రహదారి, నాగాపూర్ రహదారుల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ భూముల సమస్యలు నెలకొని, గతంలో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల మధ్య సయోద్య లేక ఇక్కడి ప్రాంత అభివృద్ధిని కుంటు పర్చారని అన్నారు. అభివృద్ధికి పార్టీలతో సంబంధం లేదని, కలిసి కట్టుగా పని చేయాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వ హయంలో బోయిన్‌పల్లి ప్రాంతంలో ఉన్న సమస్యలను తొలగించామని అన్నారు. తద్వారా ఎలివేటేట్ కారిడార్ ఏర్పాటుకు వీలవ్వడంతో ఇక్కడి ప్రాంతం అనూహ్యంగా అభివృద్ధి సాధించనుందని, ఇక్కడి ట్రాఫిక్ సమస్యను తొలగిస్తే కోకాపేట్ మాధిరిగా ఇక్కడి భూముల ధరలు పది రేట్లు పెరిగి అనూహ్యంగా అభివృద్ధి సాధించగలుగుతామని అన్నారు. ఇక జవహర్‌నగర్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న చెత్త డంపింగ్ యార్డు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. తాను మల్కాజ్‌గిరి ఎంపిగా ఉన్నప్పుడు ఇక్కడి ప్రాంత ప్రజల సమస్యల వివరాలపై పూర్తిగా అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

**మల్లారెడ్డి ఊసెత్తని సిఎం....**

మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని ఊహగానాలు వినిపిస్తుండగా, బహిరంగ సభలో ముఖ్యమంత్రి కన్నా ముందు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ మల్లారెడ్డిపై పేరెత్తకుండా విమర్శలు చేస్తూ మేడ్చల్‌లో ఇంతకాలం వరకు ఇక్కడ దుర్మార్గపు పాలన కొనసాగిందని, ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు కాకుండా కబ్జాకోరు రాజకీయాలు నడిచాయని, పేద ప్రజలు భూములు లాక్కొని వారి జీవితాలను అబాసు పాలు చేసిన నాయకుడు ఇక్కడ ఉన్నాడని మల్లారెడ్డిపై పరోక్ష్యంగా విమర్శలు గుప్పించాడు. ఈ ప్రసంగం విన్న ముఖ్యమంత్రి ఎక్కడ కూడ మల్లారెడ్డి ప్రస్తావన తీసుకురాకపోవడం, ఏమి మాట్లాడకపోవడంతో అక్కడి నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యానికి గురయ్యారు. దీంతో మల్లారెడ్డిని పార్టీలో చేర్చుకోనున్నారనే గుసగుసలు వినిపించాయి. కాగా ముఖ్యమంత్రి కార్యక్రమానికి ముగ్గురు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు వచ్చినా కూడ నియోజకవర్గ ఇంచార్జ్ తప్ప ఎవ రూ కూడ మాట్లాడకపోవడం శోచనీయం. గతంలో ఇక్కడ మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ సభా ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే, కాగా ఆ ప్రాంతంలో సభా వేధిక వేరే పక్కన ఏర్పాటు చేయడం గమనార్హం. సీఎం రేవంత్‌రెడ్డి కార్యక్రమానికి ఆలస్యంగా రావ డంతో ఆయన ప్రసంగం అబ్బురపరిచే విదంగా ఉన్నప్పటికిని మద్యలోనే కార్యకర్తలు వెళ్లిపోవడం గమనార్హం. ఈ కార్యక్రమ సందర్భంగా మేడ్చల్ మం డలానికి చెందిన ప్రస్తుత జడ్పిటిసి శైలజా విజయ నందరెడ్డితో పాటు పలువురు మాజీ సర్పంచ్‌లు, నాయకులు ఆమె వెంట పార్టీలో చేరడానికి ప్రణా ళికలు రూపొందించుకుని సీఎం సమక్ష్యంలో చేరడానికి సభా వద్ద వేచి ఉన్నా రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వారిని చేర్చుకోకపోవడం శోచనీయం. తాము ముఖ్యమంత్రి సమక్ష్యంలో చేరుతామనుకున్న వారి ఆశలు అడియా శలయ్యాయి. అనంతరం మధుయాష్కి ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరడం గమనార్హం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, మేడ్చల్ జడ్పి చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్‌రావు, సుధీర్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ నేతలు మధు యాష్కి, చిన్నారెడ్డి, నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, గుండ్లపోచపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

## కార్యకర్తల టీమ్ వర్క్‌తో గెలుపు సులభం

**చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి**

**శంకర్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** కార్యకర్తలంతా టీమ్ వర్క్ చేయడం ద్వారా ఎన్నికల్లో గెలుపు సులభమని చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం శం కర్‌పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మణి గార్డెన్స్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా మహమ్మారి నుంచి దేశాన్ని కాపాడిన గొప్ప నాయకుడు ప్రధాని నరేంద్రమోడీ అని అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది కేవలం తెలంగాణ, రంగారెడ్డి జిల్లా కోసమని అన్నా రు. అధికార పార్టీ అవినీతిని ప్రశ్నించి వ్యతిరేకంగా అధికారం మిగిలి ఉం డగానే పార్టీని విడిచి పెట్టానని గుర్తు చేశారు. ఒక్క ఎంపి గెలిస్తే భవిష్యత్ మొ త్తం మనదే, స్థానిక సంస్థల పదవులు మొత్తం మనవేనని అన్నారు. బిజెపి కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేసే పార్లమెంటు ఎన్నికల్లో విజయం మనవైపు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాములుగౌడ్, రాజా వర్ధన్‌రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, సీని యర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపిపి నర్సింలు, వీరేందర్, లోకేష్, బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని**

## భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**కేశంపేట, మార్చి9,ప్రభాతవార్త :** పాలమూరు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూడా వీరేశం అన్నారు.ఈ సంద ర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతర ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన పార్లమెంట్ సభ్యుడిని అధిక మెజార్టీతో గెలిపించాలని అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామ స్థాయినుంచి మండల స్థాయివరకు అన్నివిభాగాలు మహిళ విభాగాలు, యువజన విభాగాలు అనుబంధ సంస్థలు అన్ని ఏకమై భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కార్య కర్తలకు సూచించారు. పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచందర్‌రెడ్డిని నియమించిన సందర్భంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రాహుల్‌గాంధీ ఏఐసిసి అధ్యక్షులు కార్గే కేపి వేణుగోపాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ ఇన్‌చార్జి దీపదాస్ మున్సిలకు కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు జగదీశ్వర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలాగమొని గిరి కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీదర్‌రెడ్డి మండల బిసికమిటీ అధ్యక్షుడు రావుల పెంటయ్య ముదిరాజ్ కేశంపేట సోషల్ మీడియా ఇన్‌చార్జి వన్నాడ మనోహర్ గౌడ్ కొత్తపేట గ్రామ యూత్ అధ్యక్షుడు శ్రీదర్ కృష్ణ కాకునూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడూరు శ్రీశైలం రాములు పరత్వాలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.





గీతామందిర్‌లో శివపార్వతుల కళ్యాణ ంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర స్న్ పావనియాదవ్ తదితరులు

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం..రుద్రాభిషేకం

**ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీమద్భగవద్గీతా భక్త సమాజం సభ్యులు మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు చేశారు. పసుపునూరి కేదార్, చంద్రశేఖర్‌గుప్త దంపతుల ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రోచ్చారణాల మధ్య శ్రీశివపార్వతుల కళ్యాణం జరిపించారు. స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి లింగోద్భవకాలంలో రుద్రాభిషేకం భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం అఖండ హరేరామహరే కృష్ణ నామ సంకీర్తన జరిపారు. మున్సిపల్ చైర్‌పర స్న్ ముల్లి పావని జంగయ్యయాదవ్, శ్రీమద్భగవద్గీతా భక్త సమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక మల్లికార్జునస్వామి కళ్యాణం..అన్నదానం



ఎదులాబాద్‌లో అగ్నిగుండాలపై నడుస్తున్న భక్తులు

**ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా సాయంత్రం భ్రమరాంబికా మల్లికార్జునస్వామిల కళ్యాణం వేదమంత్రోచ్చారణాల మధ్య జరిపారు. అర్చకులు వడపతి చంద్రశేఖర్ చేతుల మీదుగా స్వామి కళ్యాణం చేశారు. ప్రస్తాయము కొట్నము, భద్రకాళీ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అర్ధరాత్రి లింగోద్భవ కాలమున రుద్రాభిషేకం, తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఓంనమశివాయ అంటూ పరమేశ్వరున్ని తలచుకుంటూ అగ్నిగుండాలపై నడిచారు. అర్చకులు చంద్రశేఖర్‌కు ధర్మకర్తలు పాదపూజ చేసి సత్కరించారు. శనివారం మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర వ్రహించగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు కంట్లం వంశస్థు ల ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఉద్యోగుల పట్ల హరీష్‌రావు వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**శంకర్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** ఉద్యోగుల వేతనాల పట్ల మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు సరికాదని, వెంటనే ఉపసంహరించుకోవాలని పిఆర్‌టియూ టిఎస్ శంకర్‌పల్లి మండల శాఖ అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో 35 రోజుల పాటు వేతనా లను, ఉద్యోగాలను సైతం ఫణంగా పెట్టి సకల జనుల సమ్మెను ఉద్యోగులు నిర్వహించారని గుర్తు చేశారు. ఆ సమ్మె పార్లమెంటును కుదిపేసిందని, తద్వారా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని అన్నారు. ఆ విషయాలన్నీ మరచి ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. వారి వేతన బిల్లులు, డిఏ, పిఆర్‌సి బకాయిలు, మెడికల్ బిల్లులు, చివరికి తాము దాచుకున్న జిపిఎఫ్ రుణాలు కూడా ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి సహకరించామని గుర్తు చేశారు. ఈ విషయాలన్నింటిని గమనంలోకి తీసుకుని హరీశ్‌రావు తన వ్యాఖ్యలను సరి చేసుకోవాలని సూచించారు.

## నేడు మహాసుందరి మహాకాళి ఆలయంలో యాగం

**శంకర్‌పల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీ పాతాళ త్రికోణ మహాసుందరి మహాకాళి ఆలయంలో ఈ నెల 10వ తేదీ ఆదివారం నాడు శ్రీ చక్ర కామేశ్వరి విదా యాగం నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2.30కి నిర్వహించే ఈ యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ధర్మాధికారి మాధవరెడ్డి తెలిపారు. యాగం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత :

### ఎమ్మెల్యే గాంధీ



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు చేయూత లభిస్తుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం నగర్ కాలనీకి చెందని చంద్రమౌళికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గాంధీ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కృషి చేస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భద్రయ్య, రమేస్ పటేల్, తిరుపతిరెడ్డి, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్



విద్యార్థులతో మాట్లాడుతున్న విదేశీ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు

హైదరాబాద్, మార్చి 9,ప్రభాత వార్త: విదేశాల్లో ఉన్నతవిద్యనభ్యసించాలనుకునే విద్యార్థులకోసం గ్లోబల్‌ట్రీ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్ ఉత్సాహంగా సాగింది. దీనికి 50కిపైగా అగ్రశ్రేణి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుంచి ప్రతినిధులు హాజరై సదస్సుకు హాజరైన విద్యార్థులతో నేరుగా చర్చించారు. ఈసందర్భంగా ఫెయిర్‌ను మాజీ మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్లోబల్‌ట్రీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకర్ అలపాటితో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్లోబల్ ట్రీసంస్థతో కలిసి మల్లారెడ్డి యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ స్టూడెంట్ ఫర్ ఇంక్యూబేషన్ సెంటర్ స్థాపనకు సహకారం అందించనున్నట్లు తెలిపారు. సిబిఐటి ప్రొఫెసర్ ఎల్ఎల్ఎన్‌రెడ్డి, సిబిఐటి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ సివి నర్సింహులు పాల్గొన్నారు.

## భువనగిరి కాంగ్రెస్ ఎంపీ టికెట్ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలి

### ఒయూ జేఏసీ నేత నరేందర్ పవార్



ఓ.యూలో మాట్లాడుతున్న ఓ.యూ జేఏసీ నేత నరేందర్ పవార్

తార్నాక, మార్చి 9 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను పీసీసీ ఉపాధ్యక్షుడు, యువ నాయకులు చామల కిరణ్‌కుమార్ రెడ్డికి కేటాయించాలని ఓ.యూ జేఏసీ నేత నరేందర్ పవార్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒయూ జేఏసీ నేత నరేందర్ పవార్ శనివారం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీకోసం ఆయన చేసిన కృషికి కాంగ్రెస్ అధిష్టానం, పీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి భువనగిరి ఎంపీ స్థానాన్ని కేటాయిస్తే3లక్షల మెరార్టీ కోసం గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు.

## హారీష్‌రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నేతలు

ముషీరాబాద్, మార్చి 9, ప్రభాత వార్త: మాజీ మంత్రి హారీష్‌రావు ఉద్యోగుల పట్ల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి స్పష్టం చేశారు. రైతుబంధు ఆపి ఏసీలో కూర్చునే ఉద్యోగులకు జీతాలిచ్చారు అంటూ హారీష్‌రావు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం దోమలగూడలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ హారీష్‌రావు వ్యాఖ్యలు రైతులకు, ఉద్యోగులకు మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయని, ఉద్యోగులు అందరూ క్షేత్రస్థాయిలో పనిచేసేవారని, వారు ఎవరూ ఏసీ గదుల్లో ఉండే వారు కాదని పేర్కొనారు. 2019 తరువాత ఒకటో తేదీ జీతాలు తీసుకోవటం ఉద్యోగులు మర్చిపోయారని, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒకటో తేదీ ఉద్యోగులకు జీతాలు వేయటం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి



కుత్బుల్లాపూర్, మార్చి 9 ప్రభాతవార్త : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ రెండంకెల స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి అన్నారు. మేడ్చల్ కండ్లకోయలో ఐటిపార్కు ప్రారంభం, బహిరంగ సభకు చింతల్ కాంగ్రెస్ నాయకులు జి.శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డిలతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీమెజార్టీతో తెలంగాణలో కాంగ్రెస్ గెలుపొందటం ఖాయమన్నారు. చింతల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు నానాటికి పెరుగుతున్న ప్రజాదరణతో ప్రజలు బ్రహరథం పట్టి కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈసందర్భంగా చింతల్ మహిళాకాంగ్రెస్ అధ్యక్షరాలు కమల, కాంగ్రెస్ నాయకులు సూర్యచందర్‌రావు, పాండు, యాదగిరి రెడ్డి తదితరుల నాయకత్వంలో భారీఎత్తున మేడ్చల్ కండ్లకొయ్యలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశానికి తరలివెళ్లారు.

## ఆహార అలవాట్లు అభిరుచుల పట్ల చిన్నారులకు అవగాహణ కల్పించాలి

### మేడ్చెల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి



ఫుడ్‌ఫెస్ట్2024ను ప్రారంభిస్తున్న మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి, బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల కరస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్, బిర్రు ఆంజనేయులు

కుత్బుల్లాపూర్, మార్చి 9 ప్రభాతవార్త: విద్యార్థులకు చిన్నప్పటినుండే ఆహారపు అలవాట్లు, ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి సూచించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్‌లోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ వినోద్‌కుమార్ జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఫుడ్‌ఫెస్ట్ 2024ను ఆయన జిల్లా ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నోరూరించే ఉత్తర, దక్షణ భారత వంటకాలపట్ల కూడా ప్రత్యేక ఆసక్తి కనబర్చడం ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వినోద్‌కుమార్ జాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ వంటకాలలో ప్రతిభ కనబర్చడంద్వారా వారిలో దాగిఉన్న సృజన్మాకతను వెలిసితీయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్లు కోల వెంకటేశ్ ముదిరాజ్, సి.హెచ్.నర్సింహులు గౌడ్, పోరంజి శ్యామ్‌ప్రసాద్ రాజు, మధు, బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ ఇంచార్జి ఆయేషా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శివమార్కండేయ స్వామి ఆలయ ప్రాంగాణంలో అన్నదానం

కుత్బుల్లాపూర్, మార్చి 9 ప్రభాతవార్త: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గాజులరామారం శ్రీ శివమార్కండేయ స్వామి ఆలయ ప్రాంగాణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఆలయకమిటీ వ్యవస్థాపక చైర్మెన్ గూదె రాజశేఖర్ పద్మశాలీ నాయకత్వంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల కాలనీలు, బస్తీలనుండి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీ శివ మార్కండేయ స్వామి ఆలయ చైర్మెన్ గూదె రాజశేఖర్ పద్మశాలీ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఆలయంలో శివరాత్రికి ప్రత్యేక పూజలు, అన్నదానాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.



ట్రాఫిక్ సిఐ వెంకట్ రావ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఐటీయు నేతలు

## ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో పోలీసుల సేవలు అమోగం

అడ్డగుట్ట, మార్చి 9 ప్రభాతవార్త: శాంతి భద్రతలను కాపాడటంలో, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో పోలీసుల సేవలు అమోగమని సిఐటియు నగర్ ఉపాధ్యక్షుడు ఎం.అజయ్ బాబు, సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టీ.మహేందర్‌లు తెలిపారు. గోపాలపురం ట్రాఫిక్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రావ్‌ను భగత్ సింగ్ ఆటోయూనియన్ కమిటీ ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులంటే ఇంకా ప్రజల్లో భయం ఉందని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను ప్రజల్లో అవగాహన తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు చిన్నా, శివ,కైలాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : కొంతం దీపిక



బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వహించిన మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న సినీ హిరో సుమన్, కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, మార్చి 9 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి, అలియా బాద్ రత్నాలయం వద్ద నిర్వహించిన మహా శివరాత్రి వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పూజలు చేస్తున్న లింగ్విస్టిక్ మైనార్టీసెల్ చైర్మన్



అప్జల్‌గంజ్, మార్చి 9 ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బాల్‌వీర్ భక్త సమాజ్ ఆద్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.తెల్లవారు జాము వరకు జాగరణ చేశారు.బాల్‌వీర్ భక్త సమాజ్ చైర్మన్ మురళీమోహన్‌అశోక్‌సింగ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఉపవాస భక్తులకు పండ్లను అందచేశారు. అన్నదానం చేశారు. చారిత్రాత్మకమైన శివాలయంలో శుక్రవారం నుంచి శనివారం తెల్లవారు జాము వరకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. భక్తులు ఆలయం ఆవరణలోనే ఉపవాస దీక్షలు విరమించారు.

## ఘనంగా శివ పార్వతుల కల్యాణం



బోరబండ స్వరాజ్‌నగర్ శ్రీహరిహార క్షేత్రంలో శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ కల్వల సత్యనారాయణరావు

యూసుఫ్‌గూడ, మార్చి 9, ప్రభాతవార్త : మహాశివరాత్రి వేడుకలను పురష్కరించుకుని బోరబండ స్వరాజ్‌నగర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. స్వరాజ్ నగర్‌లోని శ్రీహరిహార క్షేత్రంలో జరిగిన శివపార్వతు కళ్యాణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండడా అన్నిరకాల ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మ న్ కల్వల సత్యనారాయణరావు పర్యవేక్షణలో జరిగింది.

## సంక్షేమ పథకాలను బీసీలంతా సద్వినియోగం చేసుకోవాలి

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్‌గౌడ్



సామాజిక సమ్మేళనంలో ప్రసంగిస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త: బీసీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను బీసీలంతా సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి.ఆనంద్‌గౌడ్ సూచించారు. శనివారం అంబర్‌పేట నల్లకుంట డివిజన్‌లో నిర్వహించిన కుల సంఘాల సామాజిక సమ్మేళనం కార్యక్రమంకు ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నల్ల కుంట డివిజన్ కార్పోరేటర్ అమృత, జిల్లా అధ్యక్షులు సి.వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్, నల్లకుంట ఓబీసీ మోర్చా అధ్యక్షు లు యాదగిరి, నంద కుమార్‌యాదవ్, ఎస్.వెంకటస్వామి గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, బీజేపీ నాయ కులు ఎం.బి.కిషోర్ కుమార్, డి.వెంక టేష్, మధుయాదవ్, ధర్మేందర్, మీరయ్యగౌడ్ పాల్గొన్నారు.




వివేక్ కుమార్
తల్లి తండ్రుల పేరు : రేణుక, రాజేష్
సికింద్రాబాద్

## కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమద్దీకరణ రాజ్యాంగ విరుద్ధం

### జీవో 16ను రద్దు చేసి నియమకాలు చేపట్టాలి..

### తెలంగాణ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి



సమావేశంలో మాట్లాడున్న జేఏసీ ప్రతినిధులు

హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త: కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్దీకరణ రాజ్యాంగ విరుద్ధమని క్రమబద్ధీకరణ కోసం తెచ్చిన జీవో 16ను వెంటనే రద్దు చేసి టిఎస్‌పిఎస్‌సి ద్వారా నియామకాలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతినిధులు వి.శంకర్, సైదుల్‌రెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యారంగం గత 10సంవత్సరాల నుంచి సామాజిక విధ్వంసానికి గురైందన్నారు. ఖాళీగా ఉన్న సాంక్షన్ పోస్టులైన జెఎల్,డిఎల్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను నియామకం ద్వారా నింపితే ఉద్యోగాలు సాధించవచ్చునని ఎంతోమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్న సమయంలో గత ప్రభుత్వం జివో 16ద్వారా 5544 పోస్టులను కాంట్రాక్ట్ జెల్,డిఎల్ పాల్‌టెక్నిక్ లెక్షరర్స్ క్రబద్ధీకరణ చేస్తూ రాజ్యాగ ఉల్లంఘనకు పాల్పడిందన్నారు. ఈనియమకాల్లో సహజ నియామక ప్రక్రియకు తిలోదకాలిస్తూ ఎలాంటి నోటిఫికేషన్ , రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాతపరీక్ష, మెరిట్ లిస్ట్, ఇంటర్వ్యూ లాంటివి ఏవీ పాటించలేదన్నారు. ఉమాదేవి వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక 2006 కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎలాంటి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదని అది రాజ్యాంగ విరుద్దమని పేర్కొందని తెలిపారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ ప్రతినిధులు సంపత్‌కుమార్, శ్రీనివాస్, ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మేయర్, కార్పొరేటర్

నిజాంపేట్, మార్చి 9, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విల్లో వుడ్స్ సెలబ్రేట్ ది చైల్డ్‌హుడ్ ప్రీ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందిరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల గొప్పతనాన్ని వివరిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భగవంతుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పాండురంగా రావు

మూసాపేట, మార్చి 9, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి 3వ ఫేస్‌లో వున్న ఎంతో పేరుగాంచిన శివాలయంలో శుక్రవారం సాయంత్రం తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులు పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగా రావు ప్రత్యేక పూజలు, అర్చన చేశారు. వీరితో పాటు కెపిహెచ్‌బి సీఐ వెంకటేశ్వర రావు కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగా రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ ఆ పరమేశ్వరుడి యొక్క ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. . ఈ కార్యక్రమంలో కెపిహెచ్‌బి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ, ఆలయ కమిటీ చైర్మన్ రమణ, సీనియర్ అడ్వకేట్ కొండల్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: మార్కండేయ



హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని భాష్యం విద్యా సంస్థల జెడ్ఈఓ మార్కండేయ అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఇంట్రా స్పోర్ట్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వాతి, దుర్గాదేవిలు పాల్గొన్నారు.

## నల్లగండ్ల సోమేశ్వర ఆలయంలో సాయిబాబా ప్రత్యేక పూజలు



గచ్చిబౌలి, మార్చి 9 ప్రభాతవార్త : మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలి డివి జన్ పరిధి లోని నల్లగండ్ల సోమేశ్వర స్వామి ఆలయంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమి రిశెట్టి సాయిబాబా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఉపవాస దీక్షను విరమించిన భక్తుల కోసం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సాయిబాబా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ నల్లగండ్ల సోమేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొనడం తన అదృష్టమన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉండే భక్తులకు సోమేశ్వరస్వామి ఆలయంలో మరుసటి రోజు ఉపవాస విరమణ కోసం అన్నసమారాధన ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సంవత్సరం సైతం ఆనవాయితీని కొనసాగిస్తూ భక్తుల కోసం అన్నసమారాధాన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పురం విజేందర్ రెడ్డి, సభ్యులు చెన్నంరాజు, ఆకుల యాదగిరి, గిరిలతో పాటు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మంచిరేవుల వీరభద్ర స్వామి దేవాలయం



మంచిరేవులలోని వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ముంగి జ్యోతి, జైపాల్‌రెడ్డి దంపతులు

ప్రత్యేక పూజలు చేసిన ముంగి జైపాల్‌రెడ్డి

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త : గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలోని మహిమాన్విత వీరభద్ర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. శివరాత్రి వేడుకలలో భాగంగా కొనసాగుతున్న ఉత్స వాలలో శనివారం సైతం భారీ ఎత్తున ఈ ఆలయానికి బక్తులు వచ్చి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ ఆలయంను దర్శించుకునేందుకు భక్తజనం ఎగబడుతు న్నారు. శనివారం పిసిసి ప్రతినిధిని, కోకాపేట్ మాజీ సర్పంచ్ ముంగి జైపాల్‌రెడ్డి, రాజేంద్రనగర్ మండల మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు ముంగి జోతిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చడంలో వీరభద్ర స్వామి ముందు వరుసలో ఉన్నారని, ఈ దేవాలయానికి వస్తే అనంతమైన మన శ్శాంతి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తజనులు పాల్గొని స్వామి కరుణా, కటాక్షాలకు పాత్రులయ్యారు.

## సంక్షేమ సంఘాలు అధికారం కోసం పాకులాడొద్దు : మాగంటి గోపీనాథ్

యూసుఫ్‌గూడ, మార్చి 9, ప్రభాతవార్త : బస్తీల కాలనీలలో సంక్షేమ సంఘాలు అభివృద్ధి కోసం పాటుపడాలేకాని అధికారం కోసం పాకులాడవద్దని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అన్నారు. బోరబండ మధురానగర్ బస్తీలో ఎలాంటి ఎన్నిక నిర్వహించకుండా కొంత మంది యువకులు కొత్త కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించుకున్నారని ప్రస్తుత అధ్యక్షునిగా కొనసాగుతున్న వ్యక్తికి కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయించుకోవడంతో విషయాన్ని స్థానిక బస్తీవాసులతోపాటు ప్రస్తు అధ్యక్షులుగా ఉన్నవారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా బస్తీ ఎన్నికలు జరిగే వరకు ప్రజల మద్దతు ఉన్న ఆనంద్ కొనసాగుతారని తెలియజేశారు. అదేవిధంగా మధురానగర్ బస్తీలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఆదివారం శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ మధురానగర్ బస్తీలో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, కోఆర్డినేటర్ విజయసింహారెడ్డి, బస్తీవాసులు ఫక్రుద్దీన్, నరసింహాగౌడ్, తిరుపతయ్య, నజీర్, అనీఫ్, శివకుమార్, జావేద్, యూసుఫ్, ప్రేమానంద్, లక్ష్మణ్, ప్రతాప్, గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## కాకా అశయాలను ముందుకు తీసుకువెళ్లడం గొప్ప విశేషం

### మంత్రులు పొన్నం, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: దళిత నేత, కే ంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) అశయాలను ఆయన కుమారులు వివేక్ వెంకటస్వామి, వినోద్ ముందుకు తీసుకువెళుతున్నారని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. కాకా వారసత్వంలో పేదలకు న్యాయం చేయాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను వారు చేపడుతూనే పారిశ్రామిక వేత్తలుగా, రాజకీయ నాయకులుగా ముందుకు వెళుతున్నారని మంత్రులు చెప్పారు. ఎల్‌బి స్టేడియంలో కాకా వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం క్రికెట్ టి-20 టోర్నమెంట్ విజేతలకు వారు శనివారం బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. పార్లమెంట్ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి హైదరాబాద్‌లో ఫైనల్ నిర్వహణ జరిగింది. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తాను కాకాకు సొంత కొడుకును కాకపోయినప్పటికి కాకా రాజకీయ వారసత్వానికి తాను శిష్యుడని చెప్పారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను వెంకటస్వామి, చొక్కారావు, సత్యనారాయణ వద్ద రాజకియం నేర్చుకున్నానని ఆయన తెలిపారు. కాకా పేరు మీద టోర్నమెంట్ నిర్వహించి బహుమతుల ప్రదానోత్సవానికి తనను ఆహ్వానించిన వంశీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. క్రీడలనుప్రోత్సహించి రాష్ట్ర స్థాయికి తీసుకువెళ్ళాలని మంత్రి సూచించారు.

## ఆధునిక యుగంలో మహిళా శక్తి అమోఘం: కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త : ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో మగవారికి ధీటుగా రాణిస్తున్నారని మాజీ ఎంపి, చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మహిళలకు తినిపించారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ అటెండర్ స్థాయి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో మహిళలు విశేషంగా రాణిస్తున్నారన్నారు. అప్పగించిన పనులలో విజయం పొందేందుకు మహిళలు చూపుతున్న అంకిత భావం అమోఘమన్నారు. అమ్మగా, భార్యగా, సోదరిగా, కూతురిగా అన్ని బాధ్యతలు సవ్యంగా నిర్వహిస్తూనే తను ఎంచుకున్న రంగంలో రాణిస్తుండడం వారికే చెల్లిందన్నారు. ఇప్పుడిప్పుడే నారీశక్తిని రాజకీయ నాయకులు సైతం గుర్తిస్తున్నారని, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మహిళా బిల్లును ఆమోదించి ప్రత్యేక గౌరవంను ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కొండా గౌతమీరెడ్డి, భీమార్జున్‌రెడ్డి, స్వర్ణలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎడ్ల బండ్లను తిప్పుతున్న భక్తులు

## ఘనంగా స్వామివారి కళ్యాణం

**షాబాద్, మార్చి 9, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని లిం గారెడ్డిగూడ గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన సాయిరెడ్డిగూడ గ్రామం లో మల్లన్నస్వామి కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భాజాభజంత్రిల మధ్య వేదపండితులు స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిం చారు. అనంతరం బోనాలతో పెద్ద ఎత్తున్న నైవేద్యాలు సమర్పించారు. దేవాల యం చుట్టూ ఎడ్ల బండ్లు తిప్పుతూ మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా వారు మాటా్ల డుతూ.... ప్రతి సంవత్సరం శివరాత్రి నుండి మూడు రోజుల పాటు నిర్వహించే జాతరకు మండల ప్రజలే కాకుండా పక్క మండలాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు మంచిగా పండి ప్రజలందరూ బాగుండాలని స్వామి వారిని కోరుకున్నారు. స్వామి వారి కళ్యాణంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్ర శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు పొన్న వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, లింగం, రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు. మల్లన్న స్వామి దేవాలయం పున:నిర్మాణానికి దామర్ల పల్లి మాజీ సర్పంచ్ బోకుల లింగం రూ.1.50లక్షలు ఆలయ కమిటీకి అందజేశారు.



అలయానికి సహాయం అందజేస్తున్న దాత

## కారును ఢీ కొట్టిన సిమెంట్‌లారీ.. వ్యక్తి మృతి


**పూడూరు, మార్చి 9, ప్రభాతవార్త :** సిమెంట్‌లారీ కారును ఢీ కొట్టిన ఘట నలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూ రు మండలం హైద్రాబాద్, బీజాపూర్ జాతీయ రహదారిపై సోన్‌గుర్తి గేట్ సమీ పంలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ ఎస్‌ఐ మధుసూదన్‌రెడ్డి కథనం ప్రకారం హైద్రాబాద్ నగరంలోని కూకట్‌పల్లికి చెందిన విజయ్ శేఖర్ (40) అనేవ్యక్తి నగరంలో కేటరింగ్ నడుపుతున్నాడు. అయితే శుక్రవారం తన తల్లి శివపార్వతిని పరిగి మండలం బసిరెడ్డిపల్లిలో విడిచి తిరిగి హైద్రాబాద్ వెళ్లాడు. కాగా శని వారం ఉదయం తనతల్లితోపాటు తిమ్మాపూర్‌లో ఉన్న తన భార్య విజయను తీసుకెళ్లడానికి ఎపి 29, బిటి 5813 నెంబరుగల తనసొంత కారులో హైద్రా బాద్‌నుండి బసిరెడ్డిపల్లికి బయలుదేరాడు. కాగా పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గేట్ సమీపంలోకి రాగానే అతివేగంగా ఎదురుగా వస్తున్న కెఎ 32, సి 5862 నెంబరుగల్ల లారీ కారును ఢీ కొట్టడంతో కారులో ఉన్న విజయ్‌శేఖర్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య విజయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## నేడు కంకల్‌లో శ్రీ వీరబద్రేశ్వరస్వామివారి రథోత్సవం

**పూడూరు, మార్చి 9, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో వెలసిన శ్రీ వీరబద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. మహా శివరాత్రి సందర్భంగా శనివారం ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమాలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాస ధీక్షలు విరమించారు. కంకల్, పూడుగుర్తి, పెద్ద ఉమ్మెంతాల్, తదితర గ్రామాల భజన మండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలు ఆలాపిం చారు. ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శ్రీ వీరబద్రేశ్వ రస్వామివారి రథోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఇదిఇలా ఉండగా మహాశివరాత్రి సందర్భంగా మండలం పరిధిలోని పూడూరు దామగుండం శ్రీ రామలింగేశ్వరాలయం, కడ్మూరు, అంగడి చిట్టంపల్లి, చెన్‌గో ముల్, మంచన్‌పల్లి, సోమన్‌గుర్తి, పూడూరు తదితర గ్రామాల శివాలయాల్లో, రాకంచెర్ల, పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల్లోని శ్రీతిరుమలనాథస్వామి ఆలయాల్లో భక్తులు భారీఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉపవాస ధీక్షలు విరమించార్ను

## అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించిన డోకుర్ ప్రభాకర్‌రెడ్డి , సిఐ ప్రమోద్‌కుమార్

**తలకొండపల్లి, మార్చి 9, ప్రభాతవార్త** మండలంలోని చెన్నారం గ్రామ సమీపంలో ఎత్తైన కొండలపై వెలసిన మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుట్టకింద భాగం మామిడితోట సమీపంలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన జక్కు శ్యామలమ్మ నారాయణరెడ్డి దంపతులు వారి కుమారులు జగత్‌రెడ్డి తిరుపతిరెడ్డి వెంకట్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కొండల్‌రెడ్డి వారి కుమారులు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి హాజరై ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్‌తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఎంపిటిసిలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డోకుర్ ప్రభాకర్‌రెడ్డి, సిఐ ప్రమోద్‌కుమార్






ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**యాచారం మార్చి9, ప్రభాతవార్త :** యాచారంలో ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న కూలీల 8 వారాల పెండింగ్ బిల్లులు వెంటనే విడు దల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఎఐఎడబ్ల్యుయు డిమాండ్ చేసింది. శనివారం యాచారంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, జిల్లా అధ్యక్షుడు అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ...యాచారంలో 8 వారాల నుండి పని చేస్తున్న 85 కూలీల కు నేటికి కూలీ డబ్బులు రాక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ బిల్లులు విడదల చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఉపాధిహామి చట్టం తీసి వేయడం కోసం అనేక మార్పులు తీసుకువచ్చిందని వాపోయారు. ఉపాధి హామీ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కూలీలు పని చేసే ప్రదేశాంలో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అదేవి ధంగా ప్రతి రోజు కూలి రూ.800లను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజియా సాలమ్మ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో టీచర్ల మిటింగ్



పాఠశాలలో టీచర్ల మిటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**యాచారం మార్చి9, ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న శంషాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం టీచర్ల మిటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథిగా యాచారం సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట నారాయణ, ప్రముఖ డాక్టర్ యశోద, హెల్త్ సూపర్‌వైజర్ విజయ హాజరై విద్యా ర్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు....విద్యార్థులు అపజ యాలతో కృంగిపోరా దని, వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలని విజయాన్ని అందుకోవాలని సూచించారు. సరైన నిద్రతో ఆరోగ్యా న్ని కాపాడుకుంటూ ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురికాకుం డా పరీక్షలను సమర్థ వంతంగా రాయాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ యాదయ్య మాట్లాడు తూ....తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకై నోటిఫికేషన్ విడుదల అయ్యిందని, తల్లిదం డ్రులు దీన్ని సద్వినియోగ పరుచుకుని అర్హత గల పిల్లలచే అప్లై చేయిం చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ ఇంచార్జీ రాజరావు,, తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి, శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి దంపతులు ,భక్తులు గ్రామస్తులు

## అంగరంగ వైభవంగా నందీశ్వరాలయంలో కళ్యాణ మహోత్సవం

**యాచారం మార్చి9, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శివరాత్రి మహోత్స వాల్లో భాగంగా ఉత్స వాలు ఘనంగా జరుపుకున్నారు. నందీ శ్వర ఆలయ ధర్మకర్త జయేందర్ రావు పూజారి పంతులు సిద్ధేశ్వర్, మాజీ ఎంపిపి రాచర్ల లక్ష్మీ, కళవెం కటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆలయంలో ఘనంగా ఏర్పాట్లు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం అన్నప్రసాదాలు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనానికి భక్తిశ్రద్ధలతో పరమన్న పాయసలు అందరికి అందజేశారు. సిద్ధేశ్వరాల యంలో స్వామివారికి బిఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండ రెడ్డి, మాజీ సర్పంచ్ కంబాలపల్లి ఉదయనరశీ రవీందర్ రెడ్డి, గ్రామంలోని పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నా రు. సిద్దేశ్వరాలయంలో భక్తులకు బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు అందజేశారు.

## సీఎం బహిరంగసభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:** మేడ్చల్‌లో శనివారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభకు ఘట్‌కేసర్ నుంచి కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. మేడ్చల్ గుండ్లపోచంపల్లిలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ప్రజాదీవెన బహిరంగలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనగా ఘట్‌కేసర్ పట్టణం నుంచి నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో శివారెడ్డిగూడ నుంచి బస్సులు, వాహనాలలో ఓఆర్ఆర్ మీదుగా కండ్లకోయకు తరలి వెళ్లారు. మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చిల్కూరి మచ్చేం దర్‌రెడ్డి, బొక్క సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, మీసాల సుధాకర్‌రావు, విబి.వెంకట్ నారాయణ, బొంత వెంకటేశ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు బొక్క ప్రభా కర్‌రెడ్డి, మేడ్చల్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్మిడి శివప్ర దీప్‌రెడ్డి, మామిండ్ల కార్తీక్‌యాదవ్, బొక్క సత్తిరెడ్డి, మేడ్చల్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు సాయిచరణ్‌రెడ్డి, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, అనుబంధ కమిటీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు సీఎం సభకు వెళ్లారు.



ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

## బిజెపి పార్టీలో భారీగా చేరికలు

**బోడుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త :** మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్య ర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బోడుప్పల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఏర్పుల మహేష్ ఆధ్వర్యంలో చెంగిచెర్ల నుండి పెద్ద ఎత్తున యువకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపిం చుకుం టామని ధీమా వ్యక్తం చేసారు. అనం తరం పార్టీలో చేరిన వారికి ఈటెల రాజేందర్ కండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గోన శ్రీనివాస్, మేకల రవి, చంద్రశేఖర్ పార్టీలో చేరినటువంటి కార్యకర్తలు భరత్, వెంకట్‌యాదవ్, రమేష్, వంశి, కిరణ్, బిక్షపతి, భాస్కర్, సతీష్, శ్రవణ్, ముఖేష్, కిరణ్, అనిల్‌బాబు, శ్రీధర్ విష్ణులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరినవారితో ఈటల రాజేందర్ తదితరులు












## గోశాల సేవా సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు అధ్యక్షులుగా పట్లోళ్ల బాల్‌రెడ్డి

**తాండూరు, మార్చి 9, ప్రభాతవార్త:** తాండూరు గోశాల సేవా సమితి 2024-26కు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా పట్లోళ్ల బాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వినోద్‌కుమార్ జైన్, ప్రధాన కార్యదర్శిగా కోట్రిక కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మన్మోహన్ సారడా, లింగదల్లి రవికుమార్, సహాయ కార్యదర్శి కిషోర్ పటేల్, సిరిగిరిపేట్ రమేష్‌కుమార్, కోశాధికారి సంజయ్ సారడా, లీగల్ అడ్వయిజర్ పంజుగుల గుండప్ప, కార్యవర్గ సభ్యులుగా శెట్టి రమేష్, గోపాలక్రిష్ణ బాగ్రే, వేణుగోపాల్‌రెడ్డి, ఓంప్రకాష్ సోమాని, మల్లికార్జున, పటేల్ విజయ్‌కుమార్, నరేందర్‌గౌడ్, విష్ణురామ్ చౌదరి, బాలాజీ వెంకట్‌లను నియమించారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని గోశాల సేవా సమితి అధ్యక్షులు పట్లోళ్ల బాల్‌రెడ్డి తెలిపారు.

## ఈ నెల 14న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకం

**కోట్‌పల్లి, మార్చి 09, ప్రభాతవార్త;** ఈనెల 14న కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకము నాలుగు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని పంతులు గంగోళ్ళ బందయ్య తెలిపారు. ఈ నాటకము గ్రామంలో బ్రహ్మంగారు జీవిత చరిత్రవంటి నాటక రూపంలో ప్రదర్శిస్తున్నామన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు వచ్చి జయప్రదం చేయాలని అయన పేర్కొన్నారు,

## సిసి రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మేడిపల్లి వెంకటయ్య

**వవాబుపేట, మార్చి 9, ప్రభాతవార్త:** సిసిరోడ్డు నిర్మాణంలో విధిగా నాణ్యత పాటించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంటయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎత్రాజ్‌పల్లిలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో సరైన నాణ్యత పాటించినప్పుడే నిధులకు సార్ధకత లభిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు పది కాలాల పాటు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అధికారులు సహితం నాణ్యతత పట్ల రాజీలేకుండా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టిమీనపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి నాయకులు మహేందర్ వెంకట్ యాదగిరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న గ్రామస్థులు, నాయకులు

**చౌడాపూర్ మార్చి9, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని మందిపాల్ ఓంకారేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఎదరుకోలు కార్యక్రమం అనంతరం శివపార్వతుల కళ్యాణం, ఆలయ అర్చకులు రాజశేఖర్, ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శివరాత్రి ఉత్సవాల్లో రాష్ట్ర వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప దంపతులు, ఉత్సవ నిర్వాహకులు శివ శంకర్, మండల వీరశైవ సంఘం సభ్యులు, గ్రామస్థులు, భక్తులు, పాల్గొన్నారు.

## అబ్యాస నైపుణ్యతను మెరుగు పరచుకోవాలి



**ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:** బోధనా విధానంలో నైపుణ్యతను మరింత పెంపొందించుకోవాలని హైదరాబాద్ ఐఐటీ, సీఐఈ ఇక్యుబేటీ రిసోర్స్ పర్సన్ అభిలెక్‌వర్మ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో 'అన్‌లాకింగ్ దిఫ్యూచర్ ఆఫ్ కోడింగ్: ఆన్ ఇంట్రడక్షన్ టు గితుబ్, కోపైలట్, చాట్‌పిట్ 4.0 ఇన్‌ఓపెన్ సోర్స్ డెవలప్‌మెంట్' అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఎఐ విభాగాధిపతి డాక్టర్ ఎ.మ ల్లికార్జున్‌రెడ్డి, ఎ స్క్వేర్ 1 క్లబ్ ఇంచార్జ్‌లు ఈవెంట్‌ను ప్రారంభించారు. జి.విక్టర్ డేనియల్ సమన వ్యయకర్తగా వ్యవహరించిన సదస్సులో అభిలెక్‌వర్మ విచ్చేసి మాట్లాడుతూ అభివృద్ధి కోడ్‌లో చాట్‌జిపిటి, గితుబ్ కోపైలట్‌లను ఏలా వినియోగించాలో తెలియజేశారు. రోజువారి జీవితం లో చాట్‌జిపిటి ప్రభావం అభ్యాసాన్ని మెరుగుపరచడంపై ఆయన వివరించారు. హెచ్‌ఓడీ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ కోడ్‌ను అభివృద్ధి చేయడం లో చాట్‌జిపిటి, కోపైలట్ ఉపయోగించే ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా 80 మంది విద్యార్థులు ఈవెంట్‌లో నమోదు చేసుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం వినతి

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి9 ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని జంబికుంట ఎన్‌డీవై కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌కు శనివారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎన్‌డీవై కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు జి. వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు, కమిటీ సభ్యులు చైర్మన్‌ను కలిసి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న వేసవి నేపథ్యంలో త్రాగు నీటి ఇబ్బంది నుంచి విముక్తి కల్పించాలని, త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు చైర్మన్‌ను కోరారు. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఏఈ సాయి గౌడ్‌కు పైప్ లైన్‌కు కావలసిన ఎస్టిమేషన్ త్వరగా పూర్తి చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు రాజయ్య, నవీన్‌గౌడ్, గోపాల్, కోశాధికారి భూపతిగౌడ్, ఆర్గన

## కొత్త విధానాలు ప్రమాదాలను కలిగిస్తాయి

యుఎస్‌ఛాంబర్ ఆఫ్‌కామర్స్ తమ అంతర్జాయత ఐపి ఇండెక్స్ యొక్క 12వ ఎడిషన్ను విడుదల చేసింది. ఇది ఆవిష్కరణ సృజనాత్మకత ఆర్థిక పెట్టుబడులు మరియు జీవితపు నాణ్యత మెరుగుపరడం లో మేధో సంపత్తి హక్కులు యొక్క కీలకపాత్రను నొక్కి చెబుతుంది. సమగ్ర పరిశోధన ఫ్రీ ఎంటర్ప్రైజ్ యొక్క వెన్నెముకగా ఐపి హక్కుల యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తుంది.





పార్వతిపరమేశ్వరుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న నాయకులు, దంపతులు

# పెద్ద గోల్కొండ భగీరథ శివాలయంలో ఘనంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం

**శంషాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద గోల్కొండ గ్రామంలోని శ్రీ భగీరథ శివాలయంలో పార్వతిపరమేశ్వరుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచి ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు శుక్రవారం రాత్రి స్వామివారి అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతర ఏర్పాటు చేశారు. గణపతి పూజ, అభిషేకం, లక్ష్మీపూజ, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామి పూజ అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. కళ్యాణం అనంతరం తెలంగాణ ధూంధాం కార్యక్రమం రాత్రి 10 గంటలకు భజన మండలి ఆధ్వర్యంలో భజనలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన వేదపండితులు ఎస్ ప్రవీణ్‌శర్మ వడ్లఆచారి రామకింకర్ శుక్ల నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచులు కామునిభాయి సునీత కామునివాయి లక్ష్మయ్య దేవాలయ వైస్ చైర్మన్ ఆనగోని భాస్కర్‌గౌడ్, దేవాదాయ సలహాదారుడు బండారి సహదేవ్ కె అర్జున్ రెడ్డి, వెంకటేష్ రాఘవేందర్ సంతోష్ టెంపుల్ మాజీ మెయింటెనేజర్ ఆర్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



కళాకారులను సన్మానిస్తున్న మదనపల్లి మాజీ ఉపసర్పంచ్ పండాల లతాఆంజనేయులు గౌడ్

## మదనపల్లి శివాలయంవద్ద నృత్య కళాకారులకు సన్మానం

**శంషాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నూతన ఆలయంలో శివలింగ ప్రాణప్రతిష్ట నిర్వహించారు. ఐదురోజులపాటు వేడిగా పండితుల మంత్రోచ్ఛారణల మధ్యన జరిగిన ప్రత్యేక పూజకార్యక్రమాల సందర్భంగా చిన్నారి నృత్య కళాకారులు కుమారి అక్షర, ఇంద్రప్రియ, చూర్ణికా కుమారి, తాన్సీతమ అద్భుతమైన నృత్యాన్ని ప్రదర్శించారు. హిందూ సాంప్రదాయం ప్రకారం వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించిన వారిని గ్రామ మాజీ ఉపసర్పంచ్ పండాల లతా ఆంజనేయులు గౌడ్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కళాకారులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆంజనేయులు అన్నారు. చిన్నతనంలోనే అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తున్న వీరిని ఆయన ప్రత్యేకంగా అభినంధించారు.

## అంగరంగా వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### అర్ధనారీశ్వరుల పల్లకిసేవలో భారీగా పాల్గొన్న భక్తులు



అన్నప్రసాదం వడ్డిస్తున్న భక్తులు

**కొత్తూర్, మార్చి 9, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాండ గూడెం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణ వేడుకలలో భక్తులు భారీగా పాల్గొన్నారు. కొత్తూర్ పురపాలికలోని శివనగర్ కాలనీలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణం, జాగరణ అనంతరం శనివారం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మహాశివరాత్రి పర్వదినం రోజున ప్రతి సంవత్సరం శ్రీకాశీ విశ్వేశ్వర శివాలయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వ హించి స్వామివారిని పల్లకిసేవ నిర్వహించడం అనావాయితీగా వస్తుందన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వామివారి కళ్యాణం నిర్వహించి స్వామివారి పల్లకిసేవ నిర్వహించడం జరిగిందన్నారు. మరుసటి రోజు ఉదయం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జె. శ్రీశైలం గౌడ్, జె.శ్రీనివాస్‌గౌడ్, జె.సురేందర్‌గౌడ్, లింగంగుప్తా, బి.అంజయ్య గౌడ్, మోటర్ వైడింగ్ నాగేష్, భక్తులు తదితరులు ఉన్నారు.

## చిల్కూర్ చెరువులో అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**మొయినాబాద్, మార్చి 9, ప్రభాతవార్త :**మొయినాబాద్ మండలంలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్నటువంటి చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం కాడిగల నరేష్ (30) చెరువులో పడి అనుమాస్పద స్థితిలో పడి చనిపోయి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ తెలిపారు.

## మల్లురవికి ఎంపి టికెట్ కేటాయించాలి

**తలకొండపల్లి, మార్చి 9, ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యుడు మల్లురవికి టికెట్టు కేటాయించాలని కిసార్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి తలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు మ్యాకా శ్రీనివాస్‌రెడ్డి చంద్రధన ఎంపిటిసి సభ్యుడు బండేలా సుధాకర్‌రెడిల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప మున్సీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లురవికి ఎంపి టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలుస్తారని వారు అన్నారు.



## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు

**వెల్దుర్తి, మార్చి9 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని స్థానిక వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తెలిపారు. వెల్దుర్తి కుడి చెరువు కట్ట వద్ద, బేస్త వాడ, గఫూర్ మడి, పద్మశాలి వాడల్లో సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, కాంగ్రెస్ నాయకులు శంకరయ్య, దుర్గాగౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, మార్చి 9 (ప్రభాతవార్త):**

వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి సొంత నిధులతో ఉచిత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా శనివారం రాష్ట్ర మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మంచినీరు ప్రతి ఒక్కరికి అవసరమని, దాహం తీర్చే గుణం ఉన్న జైపాల్‌రెడ్డిని అభినందించారు. ప్రజాసేవ చేయడం లో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్, రామకృష్ణారెడ్డి, ముత్యాలు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి జాతరలో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, మార్చి 9 (ప్రభాతవార్త):**

వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలలో రాష్ట్ర మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివా రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జునస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్, రామకృష్ణారెడ్డి, ముత్యాలు, నాగరాజు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## 31 వరకు వెల్‌నెస్‌లో మహిళలకు ఉచితంగా వైద్య సేవలు

**సంగారెడ్డి టౌన్, మార్చి 9, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని ఈ నెల 31వ తారీఖు వరకు సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో వెల్‌నెస్ ఆసుపత్రిలో మహిళలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర లాలేష్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ లాలేష్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు (రక్త హీనత, గర్భం కోశం తదితర) ఉచితంగా కన్సల్టేషన్ లేకుండా సదుపాయాలు, సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉచిత క్యాం పులు కొనసాగుతాయన్నారు. జిల్లా మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని మేనేజింగ్ డైరెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి జనరల్ మేనేజర్ ఎం చిన్న గైనకాలజిస్ట్ అలియా రూబీ, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో పల్లెలు

### -పరమేశ్వరుడికి అభిషేకాలు, భజనలు

**పాపన్నపేట, మార్చి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాలు మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని పల్లెలు భక్తి పారవశ్యంలో మునిగితేలాయి. మండల పరిధిలోని మల్లంపేటలో శుక్రవారం అర్ధరాత్రి పరమ శివుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి అధ్యక్షులు చందన ప్రశాంత్‌రెడ్డి పాల్గొని వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు (పంచామృత, సుగంధ ద్రవ్యాల అభిషేకాలు) నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శివస్వాములు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే శారీరక, మానసిక ఉల్లాసం

**చిన్నశంకరంపేట, మార్చి 9, ప్రభాతవార్త:**

ఆటలతో మానసిక, శారీరక ఉల్లాసం సాధ్యమవుతుందని స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. శనివారం నాడు మండల పరిధి రుద్రారంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. గ్రామానికి చెందిన క్రికెట్ టీంలు మాత్రమే పాల్గొనాలని నిబంధన ఉండగా, ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 టీంలు పాల్గొన్నాయి. విజేతలుగా నిలిచిన ప్రవీన్ కుమార్ జట్టుకు రూ.10వేల రుపాయలను నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్, నిర్వాహకులు నవీన్, పాశ, ప్రవీణ్, ప్రకాష్, మహేష్, బాలరాజ్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహలుయాదవ్

**నందిగామ, మార్చి 9, ప్రభాతవార్త:** వచ్చే మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహలుయాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నందిగామ మండలకేంద్రంలోన పార్టీ కార్యాలయంలో ఏరా ్పటుచేసిన మండలస్థాయి గ్రామ కమిటీల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ముకృష్ణ, దేపల్లె కుమారస్వామి గౌడ్, నందిగామ సింగిల్‌విండో చైర్మన్ తోటగోపాల్ మాజీ సర్పంచ్ జటావత్‌రాజునాయక్, నవపేట్ రవీందర్‌గౌడ్, గంగిశెట్టి శ్రీశైలం పిట్టల రాములు బొమ్మగల నరసింహ జ్ఞానేశ్వర్ సుమన్ తుమ్మల నరసింహులు యాదవ్ సాములయ్య జటావత్‌లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



హకీంపేట్ ఆర్టీసి డిపోలో ఉద్యోగులకు ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసిన డిపో టిఎంయు కార్యదర్శి గోపు శ్రీనివాస్, ఉద్యోగులు

## ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించటం పట్ల హర్షం

**శామీర్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త** ఆర్టీసి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించినందుకు హకీంపేట్ ఆర్టీసి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసి ఉద్యోగులు కొన్నేళ్ల నుంచి ఎదురుచూస్తున్న 50శాతం బాండ్ డబ్బులు, 2017 పిఆర్‌సి 21శాతం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఆర్టీసి సంస్థ మేనేజింగ్ డైరక్టర్ సజ్జనార్‌కు హకీంపేట్ ఆర్టీసి డిపో టిఎంయు కార్యదర్శి గోపు శ్రీనివాస్, డిపో ఆర్టీసి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసి దన్యవాదాలు తెలియజేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులను ఆదుకుంటున్నందుకు వారికి దన్యవాదాలు తెలిపారు. ఎంపి ఎన్నికల తరువాత ఆర్టీసిని విలీన అపాయింట్‌మెంట్‌డే ప్రకటించి 2021వేతన సవరణ జరపాలని టిఎంయు రాష్ట్ర నాయకులు థామస్‌రెడ్డి, ఎఆర్‌రెడ్డి, కమలాకర్‌గౌడ్, డిపో కార్యదర్శి గోపు శ్రీనివాస్, ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు.

## అలియాబాద్‌లో అన్నదాన కార్యక్రమం



శివాలయంలో అన్నదానం కార్యక్రమం దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త** మహాశివరాత్రి పండుగ ఉపవాసాల విడుపులను పురస్కరించుకుని వివిధ గ్రామాల్లోని ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అలియాబాద్‌లో మహాశివరాత్రి సందర్భంగ శనివారం ఉపవాసాల విడుపుల తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు, అలియాబాద్ మాజీ ఉపసర్పంచు కె.కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అదే విధంగ శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో శివాలయాల వద్ద, పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగ శుక్రవారం రాత్రి శివాలయాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని జాగరణలు చేశారు. శామీర్‌పేటలోని శివాలయంలో శ్రీభవాని రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం, లింగోద్భవ ప్రత్యేక పూజలు, భజనలు కార్యక్రమాలు జరిగాయి. భక్తులు భారీ సంఖ్యలోనే పాల్గొన్నారు. అదే విధంగ శామీర్‌పేటలోని శ్రీసాయిబాబా శ్రీసాయిముక్తిధామంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, శుక్రవారం రాత్రి భజనలు, జాగరణ కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భక్తులు పాల్గొని శ్రీలింగోద్భవ పూజా కార్యక్రమం తరువాత శ్రీస్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 9, ప్రభాత వార్త:** పాదచారిని కారు ఢీ కోట్టగా గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అన్నోజిగూడలో శనివారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. దాదాపు 35 నుండి 40 సంవత్సరాల వయస్సు కల్గిన వ్యక్తి ఒకరు అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరాస్త సమిపంలో వరంగల్ జాతీయ రహదారిపై అడ్డదిడ్డంగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఘట్‌కేసర్ వైపు నుండి ఉప్పల్ వైపు వెళ్తున్న కారు టీఎస్ 27 బీ 2613 ఢీ కోట్టింది. దీంతో సదరు పాదచారికి తీవ్రంగా గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారమివ్వగా వైద్య సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే బాధితుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## రేడీమిక్స్ ప్లాంటు తొలగించాలని గ్రామస్తుల ధర్నా

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 9, ప్రభాత వార్త:** జనవాసాల మధ్యన ఉన్న రేడీమిక్స్ ప్లాంటును తొలగించాలని కోరుతూ మండలంలోని కాచవాని సింగారంలో కాలనీవాసులు శనివారం ధర్నా నిర్వహించారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలోని కాలనీల మధ్యన రేడీమిక్స్ ప్లాంటు ఉండటంతో దుమ్ముధూళి అధికంగా వెలువడుతుండటంతో తమ నివాస గృహాలు ధూమ్ముతో నిండిపోతున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు చేపట్టిన ఆందోళనకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింత అలవర్చుకోవాలి

### జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్, మార్చి 09 ప్రభాతవార్త : హిందూ సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని హనుమాన్‌పల్లి గ్రామంలో ప్రతినెల రెండో శనివారం హనుమన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ వారం కంబాలపల్లి జగన్ కల్పన దంపతులు నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులకు శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, జిల్లా రైతు సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, మాజీ సర్పంచ్‌లు లక్ష్మినరసింహారెడ్డి, చిన్నయ్య, శంకర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు లాయక్ అలీ, రమేష్, శ్రీను, నరసింహరాజుగౌడ్, కృష్ణయ్య, నరసింహగౌడ్, జగన్‌గౌడ్, పాండు, లక్ష్మణ్, రాజు, మురళి, నాయకులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యంల